# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 22 జూలై 2024


## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

రాయచోటి, జులై 21, ప్రభాతవార్త:



ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈనెల 22న సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్ల లో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. అక్కడ పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని తెలిపారు.

## మదనపల్లె సబ్‌కలెక్టర్‌గా మేఘస్వరూప్

మదనపల్లె, జులై 21 ప్రభాతవార్త :



మదనపల్లె సబ్‌కలెక్టర్‌గా మేఘ స్వరూప్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ఆర్డీఓగా పనిచేస్తున్న హరిప్రసాద్ అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మదనపల్లె ఆర్డీఓగా వచ్చిన ఆయన తిరిగి అక్కడికే బదిలీ కావడం జరిగింది. ఎన్నికల నిర్వహణలో ఆర్డీఓ నిధులు నిక్కచ్చిగా వ్యవహరించి పలువురి మన్ననలు పొందారు. ప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియల కార్యక్రమంలో అనంతపురం కార్పోరేషన్‌కు కమీషనర్‌గా పనిచేస్తున్న మేఘ స్వరూప్ ఐఏఎస్‌ను మదనపల్లె సబ్‌కలెక్టర్‌గా నియమించింది.

# గండికోటకు ప్రపంచస్థాయి పర్యాటకశోభను తెస్తాం

- గండికోటను సందర్శించిన జిల్లా కలెక్టర్
- స్వదేశీదర్శన్ 2.0 ప్రాజెక్టు ప్రపోజల్ లేఔట్లను పరిశీలన



కడప, జులై 21, ప్రభాతవార్త

చారిత్రాత్మక నిర్మాణమైన గండికోటను ప్రపంచస్థాయి పర్యాటక శోభను తీసుకొస్తామని జిల్లా కలెక్టర్ శివశంకర్ అన్నారు. ఆదివారం జమ్మలమడుగు మండల పరిధిలోని గండికోటను ఆర్డీఓ శ్రీనివాసులు, స్వదేశీ దర్శన్ 2.0 ప్రాజెక్టు అధికారులు, పర్యాటకశాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. మొదటగా జిల్లా కలెక్టర్ గండికోటలోని జుమా మసీదును పరిశీలించారు. ఆర్కియాలజి డిపార్ట్‌మెంట్ సభ్యులు ఆయనకు గండికోట చారిత్రక నేపథ్య విశేషాలను తెలియజేశారు. అనంతరం ఆయన ధాన్యాగారాన్ని సందర్శించి అక్కడ నుండి గండికోటలోని వ్యూపాయింట్ వద్ద గల గండికోట లోయ, ఎర్రకోనేరును పరిశీలించారు. మాధవరాయ దేవాలయాన్ని సందర్శించి రోప్‌వే పాయింట్‌ను పరిశీలించారు. అనంతరం గుర్రపుశాలల ప్రదేశాన్ని, టెంట్ ఏరియా, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సందర్శకులతో, పిల్లలతో మాట్లాడారు. గండికోట అభివృద్ధి కోసం తయారు చేసిన ప్రపోజ్డ్ స్వదేశీ దర్శన్ 2.0 ప్రాజెక్టు లేఔట్లను అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఇందులో ముఖ్యంగా పర్యాటకులు ఇబ్బందులు పడకుండా కాలినడకన నడవడానికి పెడస్ట్రియల్ పాథ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే అడ్వెంచర్ యాక్టివిటీస్ తోపాటు చిన్న పిల్లలు ఆహ్లాదకరంగా ఆడుకునేందుకు చిల్డ్రన్స పార్కు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా సందర్శకులను ఆకర్శించే గండిలోయ వ్యూపాయింట్ వద్ద పకడ్బందీగా సేఫ్టీ రెయిలింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. సుదూరు ప్రాంతాల నుంచి క్యాంపెనింగ్ చేయడానికి వచ్చే పర్యాటకుల కోసం అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గండికోటలోని ప్రతి చారిత్రక నిర్మాణం వద్ద సైనేజన బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ స్వదేశిదర్శన్ ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేయనున్న ప్రపోజల్ ప్రాంతాలను కాలినడకన తరుగుతూ అన్ని ప్రదేశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, స్వదేశీ దర్శన్ ప్రాజెక్టు అధికారి సాజిత్, జిల్లా పర్యాటక అధికారి రామ్‌కుమార్, మైలవరం రిజర్వాయర్ ఏఈ గౌతంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా సీతారాముల కల్యాణం



ఒంటిమిట్ట, జూలై21 ప్రభాతవార్త:

స్థానిక కోదండరామాలయంలో ఆదివారం సీతారాముల కల్యానం అత్యంత వైభవంగా నిర్వహంచారు. ప్రతి నెల పౌర్ణమి రోజున ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. ఆందులో బాగంగా ఆదివారం నిర్వహించారు. ముందుగా మూల విరాట్‌లకు అభిషేకం చేసి ప్రత్యేక పూలతో అలంకరించారు. ఆనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ఆలంకరించి వేదికపై ఆశీనులను చేశారు. వేద మంత్రోచ్చారనల మద్య కల్యాణతంతును ప్రార ంభించారు. ఆలయ ఆర్చకులు వీణరాఘవాచార్యులు. మనోజ్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఉత్సవ మూర్తులపై జిలకరా బెల్లం ఆమర్చారు. తరువాత మాంగల్యాధారణ గావించారు. ఆదివారం గురుపౌర్ణమి కావడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి కల్యాణాన్ని తిలకించారు. ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తులు బారులు తీరి కోదండరామున్ని దర్శించుకున్నారు. కల్యాణానికి రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి కల్యాణాన్ని వీక్షించారు. ఆదివారం గురు పౌర్ణమి కావడంతో ఆలయంల భక్తులతో నిండిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టిటిడి ఆదికారులు తగిన చర్య లు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆదికారులు, భక్తులు పాల్గోన్నారు.

## కడప మున్సిపల్ నూతన కమిషనర్‌గా తేజ్ భరత్

కడప కార్పోరేషన్, జులై 21, ప్రభాతవార్త:



ప్రస్తుత కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌ను సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా తేజ్ భరత్ నియామకం చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. కడప జేసీ గణేష్‌కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌గా ఎండీగా నియామకం అయ్యారు. కడప జాయింట్ కలెక్టర్, అడిషన్ మెజిస్ట్రేట్‌గా అధిపతి సింగ్ నియామకం అయ్యారు.

## విద్యాప్రధాత సానపురెడ్డి గోపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

ఉపాధ్యాయుడిగా, వైద్యుడిగా గోపాల్‌రెడ్డి సేవలు అభినందనీయం

:మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి



బద్వేలు అర్బన్, జూలై 21 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని బోవిళ్ళవారిపల్లెలో నివాసం ఉంటున్న దివంగత విశ్రాంత ఉపాధ్యాయుడు సానపురెడ్డి గోపాల్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్‌రెడ్డి, ఏపీ పెన్షనర్స్ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మీనాక్షిరెడ్డి అన్నారు. ఆదివారర దివంగత విశ్రాంత ఉపాధ్యాయుడు సానపురెడ్డి గోపాల్ రెడ్డి ద్వితీయ వర్ధంతి పురస్కరించుకుని వారి కుమారులు సానపురెడ్డి రామగోపాల్‌రెడ్డి, సానపురెడ్డి రాధాక్రిష్ణారెడ్డి కుటుంబ సభ్యుల సహకారంతో బద్వేలు పట్టణంలోని షాలోమ్ అనాథాశ్రమంలో తల్లిదండ్రిలేని అనాథలకు సుమారు రూ.25వేలు విలువ చేసే విద్యా సామాగ్రి వితరణ, అనంతరం పలుచోట్ల ఆర్టీసీ బస్టాండు, మసీదు, మరియురోడ్లపై తిరుగుతున్న యాచకులకు తెలుగుగంగ కాలనీలోని నిరాశ్రయంలోని అనాథ వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం ఏపీ పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో సానపురెడ్డి గోపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, పలువురు పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు డాక్టర్ మీనాక్షిరెడ్డి మరియు పలువురు పెన్షనర్స్ సంఘం సభ్యులు పలువురు ఘన నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, డాక్టర్ మీనాక్షిరెడ్డి పలువురు మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయుడు సానపురెడ్డి గోపాల్ రెడ్డి ఉపాధ్యాయుడిగా బద్వేలు పట్టణ, పరిసర ప్రాంతాలలో 30 సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించి, విధి నిర్వహణలో ఎక్కడ కూడా ఎటువంటి చిన్న మచ్చ లేకుండా అందరి మన్ననలు పొందారన్నారు. ఆయన వద్ద చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు అనేక రంగాలలో స్థిరపడి ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. అలాగే ఉపాధ్యాయుడిగానే కాకుండా వైద్యుడిగా గత 40 సంవత్సరాల నుండి బద్వేలు ప్రాంతంలో ఎక్కడ ఎవరైనా ప్రమాదాలకు గురై కాళ్ళు, చేతులు గాయపడిన వారికి మెరుగైన వైద్యం చేసి, పిండి కట్టు కట్టి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా ఎంతో మందికి సేవలందించారన్నారు. మంచితనానికి మారుపేరుగా కల్మషం ఎరుగని మంచి మనసుతో, ఆప్యాయత, అనురాగాలతో ఎదుటి వారి మొఖంలో చిరునవ్వులు పూయిస్తూ అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. అనంతరం వారి కుమారులు సానపురెడ్డి రామగోపాల్‌రెడ్డి, రాధాక్రిష్ణారెడ్డిలు మాట్లాడుతూ తమ తండ్రి ఉపాధ్యాయులుగా అనేక మంది విద్యార్థులకు నేర్పించిన విద్యాబోధన నేడు ఎంతోమంది ఉన్నతస్థాయికి చేరుకుని అనేక శాఖలలో విధులు నిర్వహిస్తూ ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. తమతండ్రి అకాల మరణం తమ కుటుంబానికి తీరనిలోటన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే రోజులలో కూడా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తమ కుటుంబ సభ్యుల సహకారంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గడి పుల్లంరాజు, రామసుబ్బారెడ్డి, గంజికుంట పుల్లయ్య, రామసుబ్బయ్య, ఆనందరావు, పిచ్చయ్యతోపాటు ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ పలువురు పెన్షనర్స్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



రాజంపేట డివిజన్‌లో ఇక

# 'ఐఏఎస్' పాలన

భూ అక్రమాలు నిగ్గు తేల్చేందుకేనా సబ్ కలెక్టర్ నియామకం?

నేడు బాధ్యతలు స్వీకరించనున్న నిదియా దేవి

రాజంపేటకు 24వ ఐఏఎస్ రాక

రాజంపేట అర్బన్, జూలై 21, ప్రభాతవార్త:



రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో ఇక ఐఏఎస్ పాలన ప్రారంభం కానుంది, రాష్ట్రంలో పాత సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ఒకటైన రాజంపేటలో 24వ సారి రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారిని నియమించింది. రాజంపేట సబ్ కలెక్టర్‌గా అనంతపురం జడ్పీ సీఈఓగా పనిచేస్తున్న వైఖోం నిదియా దేవిని నియమించడం వెనుక రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌లో వేలాది ఎకరాలు కబ్జా జరిగిన వ్యవహారం నిగ్గు తేల్చేందుకేనని రెవెన్యూ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కూడా కేతన్ గార్డ్ ఐఏఎస్ అధికారిగా ఇక్కడ పాలన అందించారు. ఆయన హయాంలో భూ కబ్జాలకు అవకాశం లేకుండా పోయింది. వైసీపీ హయాంలో రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలలో పెద్దఎత్తున భూ కబ్జాలు జరిగాయి, వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయి. తాసిల్దార్ స్థాయి నుంచి ఆర్డీఓ స్థాయి వరకు అందరూ అక్రమార్కులతో చేతులు కలపడంతో ప్రభుత్వ భూములు అక్రమార్కుల చేతులు మారాయి. ఫలితంగా డివిజన్‌లో ప్రభుత్వ భూములకు దిక్కు లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లోనే ఐఏఎస్ అధికారిని నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త ఐఏఎస్ అధికారిణి నేడు బాధ్యతలు స్వీకరిస్తారని అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. సబ్ కలెక్టర్ వరకు పనిచేసిన వారి వివరాలలోకి వెలితే 1950లో మొదటి ఐఏఎస్ అధికారిగా కే.శ్రీనివాసన్ పనిచేశారు. ఆ తర్వాత కే.రామచంద్రన్, ఎమ్మార్‌పై, టిఎల్ శంకర్, డి ఆరోరా, ఎ.వల్లియప్పన్, కే.రామచంద్రమూర్తి, ఎంఎస్ రాజాజీ, సీఎస్ రంగాచారి, సతి బాలకృష్ణ, బాబు రామ్, అశోక్‌కుమార్ గోయల్, జానకీ కృష్ణమూర్తి, విశర్మరావు, మినీ మ్యాథ్యూ, షఫీక్ జామన్, రణదీప్ సుడాన్, ఏసీ పునీత, అజయ్ జైన్, ప్రీతీ మానా, కేతన్‌గార్గ్ ఐఏఎస్‌లుగా పనిచేశారు. ఐఏఎస్‌లుగా పనిచేసిన అధికారులంతా డివిజన్‌పై తమదైన ముద్ర వేశారు. రెవెన్యూ సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. తాజాగా సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న వైఖోమ్ నిదియా దేవి ఎలా డివిజన్‌లో ఎలా పనిచేస్తారో వేచి చూడాల్సిందే.




తైక్వాండో జిల్లా స్థాయిలో పోటీలలో

## మెరిసిన దువ్వూరు క్రీడాకారులు




దువ్వూరు, జూలై 21, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణంలోని కేఎంహెచ్ ఆడిటోరియంలో ఈనెల 20వ తేదిన శనివారం జరిగిన ఫస్ట్ కడప జిల్లా తైక్వాండో ఛాంపియన్‌షిప్‌పోటీలలో దువ్వూర్వుకు చెందిన శ్రీ షిరిడి సాయి హైస్కూల్ ఆవరణంలో విన్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు ఏకంగా 16మెడల్స్ సాధించి థర్డ్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవలం చేసుకున్నరు. గెలుపొందిన క్రీడాకారులకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, డా.కాల్వ విజయనాగేంద్ర, డా.సమిత పథకాలను బహుకరించినట్లు మాష్టర్ ఎం.సుధీర్‌కుమార్ తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో 3బంగారు పథకాలు, 7రజత పథకాలు, 6కాంస్య పతకాలు సాధించారు.

## అట్టహాసంగా సభ్యత్వ నమోదుకు శ్రీకారం

రాజంపేట అర్బన్, జూలై 21, ప్రభాతవార్త:



రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఆదివారం అట్టహాసంగా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. జనసేన పార్టీ బలోపేతమే మనందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం(యల్లటూరు భవన్) నందు పార్టీ క్రీయాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ అన్ని మండలాల నాయకులు, జనసైనికుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు భరోసా, వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలి, వారికి ఏదైనా ప్రమాదం జరిగితే అండగా ఉండాలి అనే ఉద్దేశంతో దేశంలో తొలిసారిగా అధినేత పవన్‌కళ్యాన్ క్రీయాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించాలని అన్నారు. అధిష్టాణం అదేశానుసారం ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10వేల సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండల నాయకులు, జనసైనికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ అధ్యక్షులుగా రమణారెడ్డి ప్రమాణస్వీకారం




పీలేరు, జూలై 21 ప్రభాతవార్త:
లయన్స్‌క్లబ్ పీలేరు ప్లాటినమ్ నూతన అధ్యక్షులుగా విశ్రాంత జీవితభీమా సంస్థ మేనేజరు బీ.వి.రమణారెడ్డి ఆదివారం స్థానిక బీకేఆర్ రెసిడెన్సీలో ప్రమాణస్వీకారం చేశారు. క్లబ్ పూర్వపు చిత్తూరు జిల్లా అధ్యక్షులు భక్తవత్సలరెడ్డి, రమణారెడ్డి కార్యదర్శిగా ఏకాంతంరెడ్డి, కోశాధికారిగా శివఫణేష్‌లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో భక్తవత్సలరెడ్డి మాట్లాడుతూ క్లబ్ సామాజిక కార్యక్రమాలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో వైద్యశిబిరాలు, కంటిపరీక్షలు చేయించడంతో పాటు కంటి అద్దాలు కూడా ఉచితంగా ఇచ్చే కార్యక్రమాలు విస్తతంగా చేయాలని అన్నారు. సేవా కార్యక్రమాలు పట్టణాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా చేయడం వలన పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు చేయూత ఇచ్చినట్లు ఉంటుందని చర్చించారు. అద్యలు రమణారెడ్డి మాట్లాడుతూ క్లబ్ ఆధ్వ ర్యంలో వైద్యశిబిరాలతో పాటు ప్రధానంగా పీలేరు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కషిచేస్తానని ఇందులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం ఉందని కోరారు. ఈకార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ రామమోహన్‌రెడ్డి, సురేంద్రనాదరెడ్డి, సంజీవరెడ్డి, వెంకటరమణ, హుమయూన్, కష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా అరికట్టాలి



పీలేరు, జూలై 21 ప్రభాతవార్త:
రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లె రాంప్రసాద్‌కి బీజేపీ సీనియర్ నాయకులు పులి నరేంద్రరెడ్డి దష్టికి వచ్చిన సమస్యను మంత్రి గారికి వినతిపత్రంలో అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్రరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో పశువుల అక్రమ రవాణా తీవ్ర సమస్యగా ఉంది. అందువల్ల ప్రజలు వ్యవసాయానికి, పశువుల సంరక్షణకు హాని కలుగుతుంది, పశువులను అక్రమ రవాణా దారులు కళేబరాలకు పంపుట వలన పశువుల సంతతి తగ్గి వాటి ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుంది. దీనివల్ల రైతులకు ఆర్థికంగా నష్టం కలుగుతుంది.మంత్రిగారు స్పందించి సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకుని మన రాష్ట్ర రైతులకు పశువులకు రక్షణ కలుగుతుంది, వ్యవసాయ రంగం పటిష్టంగా పాడిపరిశ్రమ అభివద్దిచెందుతుందన్నారు.

# 70 మంది మహిళలకు వైద్యపరీక్షలు

కేవి.పల్లె, జూలై 21 ప్రభాతవార్త:
మండలంలోని ఎంవి.పల్లె పంచాయతీ గుండ్రేవారిపల్లెలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈశిబిరం శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అరవిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో నిర్వహించారు. ఈసందర్భంగా 70 మంది మహిళలకు ప్రత్యేకంగా గర్భాశయ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టు కోఆర్డినేటర్ శశికుమార్‌రెడ్డి, సభ్యులు బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వైద్యులు విద్య ,సుజన, పూజిత, జిలానీ, సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




చిన్నమండెం, జూలై 21, ప్రభాతవార్త :
మండలంలోని మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నమండెం కస్బాలో ఉదయం 8 గంటల నుండి 3 గంటల వరకు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి చిన్నమండెం మండలం నుండే కాకుండా గుర్రంకొండ, పెద్దమండెం, సంబేపల్లె మండలాల నుంచి ప్రజలు విచ్చేసి కంటి వైద్యం చేయించుకొన్నారు. వీరిలో శస్త్ర చికిత్సకు 38 మంది ఎంపిక కాగా, వీరిని తిరుపతికి రెఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం చిన్నమండెం మానవతా మూర్తులు, రాయచోటి మానవతా మూర్తులు శివగంగిరెడ్డి, తదితరులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా చిన్నమండెం మానవతా తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# సాయిబాబా ఆలయంలో అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి ఉత్సవాలు



పీలేరు,జూలై 21 ప్రభాతవార్త:
స్థానిక సాయిబాబా గుడివీధిలోని శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. బాబా ఆలయంలో గురుపౌర్ణమిని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాలపై ఆలయ అర్చకులు శివప్రసాద్‌స్వామి మీడియాకు తెలియజేస్తూ ఆదివారం ఉదయం నుంచి కూడా సాయిబాబాకు పంచామతాభిషేకం, అర్చనలు, ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహంచడం జరిగిందన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేశారన్నారు. దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాదాల వితరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఆలయనికి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు , ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మేనేజరు రాజారెడ్డి, శీన , ద్వారక, తదితరులు పాల్గొన్నారు.

# టైక్వాండో చాంపియన్షిప్‌లో నందలూరు విద్యార్థుల ప్రతిభ




నందలూరు,జులై 21,ప్రభాతవార్త:
ప్రొద్దటూరులో జిల్లాస్థాయి టైక్వాండో చాంపియన్షిప్ పోటీలలో నందలూరు విస్డం స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూనించారు.ఈ పోటీలలో మొత్తం 12 మంది విద్యార్థులు పాల్గొనగా రెండు స్వర్ణాలు ఆరు రజితాలు నాలుగు కాంస్య పథకాలను గెలుపొందారు.వీరిలో వలమీ మనోజ్ఞ సాయి,ఎస్.మహమ్మద్ స్వర్ణాలు పథకాలు సాదించగా కే.గగన దీపిక,వై.విశిష్ట దేవంక,డి లేఖన,విగ్నేష్ లు కాంస్య పథకాలు మరియు ఎస్ మైలా,సాయి రూప,నిఖిల్,సాయి విగ్నేష్,భువనేష్,డి.ఈశ్వర్ లు రజక పథకాలు అందుకున్నారు,కరాటే విద్యార్థులను విస్డం స్కూల్ కరస్పాండెంట్ వలిమి రాధా ఈ సందర్భంగా అభినందించారు.ఇలాగే రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో పథకాలు సాధించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో టైక్వాండో కరాటే సీనియర్ కోచ్ సుధాకర్ పాల్గొనడం జరిగింది.

# కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ బదిలీ

కలికిరి, జులై 21, ప్రభాతవార్త:
మండల కేంద్రంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న పాండురంగను ఇటీవల తిరుపతికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో తిరుపతి వ్యవసాయ కళాశాలలో పనిచేస్తున్న మంజులను కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్‌గా నియమించినట్లు తెలిసింది. త్వరలో ఆమె బాధ్యతలు చేపడతారని తెలుస్తోంది. పాండురంగ కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్‌గా సంవత్సరం, మూడు నెలలు కావడం జరిగింది. అతి కొద్ది రోజులుగా కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహించిన పాండురంగను తరుపతికి బదిలీ చేయడంపై చర్చనీయాంశంగా మారింది.

# ఆధార్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

రామాపురం, జులై 21, ప్రభాతవార్త:
మండలంలోని 13 గ్రామాల్లో ఆధార్ కార్డు ఉన్న వారు, అప్‌డేట్ చేసుకోని వారు కొత్తగా నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. ఈనెల 23 నుంచి 27 వరకు ఈ క్యాంప్‌ను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల వారీగా 23న కుమ్మరపల్లి, వెంకటరెడ్డిగారిపల్లి గువ్వల చెరువు, 24న కసిరెడ్డిగారిపల్లి కొత్తపల్లి, భయ్యారెడ్డిగారిపల్లి, సూర్యనారాయణపురం, 25న చిట్లూరు సరస్వతిపల్లి, 26న పప్పిరెడ్డిగారిపల్లి, నీలకంఠారావుపేట, 27న రాచపల్లి గోపిగుడిపల్లిలో కాగా సరస్వతిపల్లి గువ్వల చెరువులలో స్పెషల్ మొబైల్ క్యాంప్‌లు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నీటిపారుదల శాఖామంత్రిని కలిసిన బాలిశెట్టి హరిప్రసాద్

కడప వైద్యవిభాగం, జులై 21, ప్రభాతవార్త:



అన్నమయ్య డ్యాం పునర్ నిర్మాణం ఒంటిమిట్ట చెరువుకు పైపులైను ద్వారా త్వరగా నీరు అందించాలని భారీ నీటి పారుదలశాఖామంత్రి నిమ్మల రామానాయుడును కడప జిల్లా తెదేపా సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ టీడీపీ నాయకులతో కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నమ్య డ్యాం తెగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్వరగా అన్నమయ్య డ్యాం పునర్‌నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో కోరారు.

# శాకాంబరీ నమోస్తుతే



జమ్మలమడుగు, జులై 21, ప్రభాతవార్త:
మండల పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కన్యతీర్థంలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ ఛైర్మన్ శివనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆషాడ మాస శుద్ధపౌర్ణమి సందర్భంగా ఆకు కూరలు, కూరగాయలు, పండ్లతో వివిధ ఆకారాల్లో దండలు వేసి అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు. ఆలయ అర్చకులు హరిహరనాథ శర్మ ఆలయాన్ని ప్రాంగణాలను అమ్మవారి మూల విరాట్, పూజా విగ్రహాలను అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణమంతా ఆకు కూరలు కూరగాయలతో అలంకరించిన తీరు వన దేవతను తలపించింది. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం తరలివచ్చారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



జమ్మలమడుగు, జులై 21, ప్రభాతవార్త:
జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని ముద్దనూరు రోడ్డులో గల సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఆయన సతీమని తులశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బుర్రకథ కళాకారిని లక్ష్మిదేవికి పవన్ కళ్యాణ్ సినిమాలో పాటపాడే అవకాశం

లక్కిరెడ్డిపల్లె,జులై 21,ప్రభాతవార్త:



మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లెకు చెందిన బుర్రకథ కళాకారిని లక్ష్మిదేవికి పవన్ కళ్యాన్ నటించబోయే ఓజి సినిమాలో ఒక పాట పాడటానికి అవకాశం దక్కింది.ఈ మధ్య కాలంలో ఈ నెల 14వ తేదీన ఆహా టీవిలో సీజన్ 3 ఇండియన్ తెలుగు ఐడోల్ కార్యక్రమంలో భాగంగా గ్రామవాసులు జానపదగేయాలు అనే ప్రోగ్రామ్ లో పాల్గొని మంచి జానపద పాట సుండపల్లె సంతకుపోయిన సున్నాలు తెస్తావా అనే జానపద గేయం పాట టీవిలో శ్రోతలను ఆనందపరిచే విదంగా పాడిందని ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ జానపద పాటను మెచ్చుకొని మోమోంటో తో పాటు నగదు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.రెండు నెలల కిందట పుష్ప సినిమాలో ష్యూటింగ్లో పాల్గొని ఒక పాటను ఆలపించనట్లు తెలిపారు.ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించబోవు ఓజి అనే సినిమాలో ఒక పాట పాడే అవకాశం కల్పిస్తున్నట్లు టిటిడి అన్నమయ్య సంకీర్ణ ఆమోనిస్టు మహాదేవ తెలిపారు.లక్కిదేవి బుర్రకథలు,రేడియోలో జానపద గేయాలు ఆలపించేది ఏదైన శుభ కార్యాలయాలకు బుర్రకథలు చేప్పేది ఈమె పాటలను రేడియో సంపాదకులు జయసింహ సహాకారంతో హైదరాబాదులోని ఆహ టీవిలో వస్తున్న తెలుగు ఐడోల్ ప్రోగ్రాంలో పాల్గొని తన పాత్రను ఆలపించింది.దీంతో గాయకురాలు గీతామాదురి,సంగీత దర్శకుడు తమన్ చేతులు మీదుగా ప్రశంసలు అందించారు.ఎక్కడో గ్రామీణ ప్రాంతంలో పుట్టి సినిమాలల్లో పాటలు పాడే అవకాశం దక్కినందుకు రేడియో సంపాదకులు జయసింహ సంగీత దర్శకుడు తమన్ గీతామాధురి,టిటిడి అన్నమయ్య సంకీర్తన ఆమోపిట్లు మహాదేవ కు కృతజ్ఞతలు లక్ష్మిదేవి తెలిపారు

# మంత్రి చొరవతో అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తాం



లక్కిరెడ్డిపల్లె,జులై 21,ప్రభాతవార్త:
రాష్ట్ర రోడ్డు రవాణా క్రీడలు,శాఖ మంత్రి మండిపల్లె రామ్ ప్రసాదు రెడ్డి చేరవతో లక్కిరెడ్డిపల్లెను అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి మండిపల్లె రామ్ ప్రసాదు రెడ్డి సోదరుడు మండిపల్లె లక్ష్మిప్రసాదురెడ్డి తెలిపారు.ఆదివారం సోములవాండ్లపల్లెలో నాగసాయి శుభకార్యానికి ఆయన హజరయ్యారు.ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ,రాయచోటి నియోజకర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు మంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.ఈ ఏడాది కరువు వచ్చిందని వర్షాలు కురవలేదని అరకొరగా సాగుచేసిన వేరుశనగ,వర్రినారులు ఎండిపోయే పరిస్థితిలు ఉన్నాయని వెలుగల్లు ప్రాజెక్టు నీరు అందించే విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.లక్కిరెడ్డిపల్లె మండలంలో గ్రామీణ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టి అభివృద్ధి చేస్తానన్నారు.గ్రామాలల్లో త్రాగునీరు,రోడ్లు,పక్కా గృహాలు సమస్యలు త్వరితగతినే పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి మదన్‌మోహన్,జానకీడు నాగసాయి.కావళి ఆంజనేయులు,రమణ,వెంకటరమణ.ఎం.యర్రంరెడ్డి.రంగడు, సోమశేఖర్ ఆంజనేయులు,వికానందరెడ్డి,శివారెడ్డి,వెంకటక్రిష్ణ గణేష్,రెడ్డియ్య,గంట సుదర్శన్,ఉమాపతి. జానరేడు రెడ్డెయ్య బాలాజి తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞానమనే చీకటిని తొలగించే శక్తే గురువు

– గురుపౌర్ణమి పూజల్లో వైసీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం, జులై 21, ప్రభాతవార్త:



అజ్ఞానమనే చీకటిని తొలగించే శక్తే గురువని వైసీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా రామాపురం మండలం నీలకంఠరావుపేట దర్గాలో షిర్డీ సాయి ఆలయంలోనూ, సద్గురు దర్గా స్వామీజీ, సద్గురు దర్గా మాతాజీల మహాసమాధుల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. దర్గా నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ దేవుడి దయతో వర్షాలు సక్రమంగా కురిసి పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బ్రహ్మసూత్రాలు, మహాభారతం, భాగవతంలను, ఉపనిషత్తులు, అష్టాదశ పురాణాలు అందించిన మహోన్నతుడు జ్ఞాన బ్రహ్మ వ్యాస మహర్షి జన్మదినమే గురుపౌర్ణమి అన్నారు. సమాజ ఉన్నతికి నిత్యం త్యాగం చేసే గురువులకు వందనాలు తెలియజేస్తూ జిల్లా ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆయూబ్, సహదేవరెడ్డి, ఇంతియాజ్, జాఫర్, దర్బార్, రియాజ్, ఆంజనేయులు, కొండయ్య, శ్రీనివాసులు, ఖాజా, ఇలియాస్ పాల్గొన్నారు.

# లక్ష్మీ ఎలైట్ పార్క్ బ్రోచర్ ఆవిష్కరణ

మైదుకూరు జులై 21,ప్రభాతవార్త :



ప్రముఖ పారిశ్రామిక వేత్త, భారతీయ జనతా పార్టీ మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని నంద్యాల రోడ్డులో గల కెఎస్‌సి కల్యాణ మండపంలో లక్ష్మీ ఎలైట్ పార్క్ బ్రోచర్ ఆవిష్కరణను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు,భారత కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వశాఖ సెంట్రల్ బోర్డు మెంబర్ వి.శ్రీనివాసనాయుడు,స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి,బిజెపి నాయకులు వనతాల సురేష్,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మల్లెల శ్రావణ్ కుమార్ రెడ్డి,బాలకృష్ణ యాదవ్,ఆర్.శ్రీనివాసులు,ధనపాల జగన్‌తదితరులు పాల్గొని లక్ష్మీ ఎలైట్ పార్క్ అపార్ట్‌మెంటు బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మీ ఎలైట్ పార్క్ అపార్ట్‌మెంటు అమ్మకాలు అద్భుతంగా జరగాలని అన్ని రకాల హంగులతో సౌకర్యాలతో చట్టబద్ధమైన అనుమతులు పొంది అపార్ట్‌మెంటు నిర్మానానికి శ్రీకారం చుట్టిన ప్రముఖ పారిశ్రామికవేత్త మాచనూరు సుబ్బరాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు



లక్కిరెడ్డిపల్లె,జులై 21,ప్రభాతవార్త:
మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు భక్తులతో గంగమ్మ జాతర ఆవరణం అంత కిక్కిరిసింది ఆషాడ మాసంలో అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పిస్తారు ఆషాడ మాసంలో చాలా మంది అమ్మవారికి మొక్కుబడు చెలిస్తారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు చెల్లు గంగయ్య యాదవ్ కుటుంబ సభ్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి దర్శన భాగ్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి నాగేశ్వరమ్మ మార్కండేయ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కూలిపోయిన బ్రిడ్జికికి బాద్యులెవరు?

పోరుమామిళ్ల, జూలై 21 ప్రభాతవార్త :
కలసపాడు మండలం పరిధిలోని పోరుమామిళ్ల– గిద్దలూరు ప్రధాన రహదారిలోని శంకవరం దగ్గర ఆదివారం బ్రిడ్జి కూలిపోయింది. దీంతో వాహనాలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కార్యవర్గ సభ్యులు రవికుమార్, కేశవ, ఫిరోజ్ అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జి ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ఆర్‌అండ్‌బి అధికారుల నిర్లక్ష్యంగా ఉండడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ప్రజలు చనిపోయిన మాకు సంబంధం లేదు అన్నరీతిలో ఉండడం చాలా బాధాకరమని ఈ పద్ధతిని ఆర్‌అండ్‌బి అధికారులు విడనాడి ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నించారు.

# ఘనంగా గురుపూజ మహోత్సవాలు వేడుకలు



బ్రహ్మంగారిమఠం, జూలై 21 ప్రభాతవార్త :
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి వేదపండితుల ఆలయ ప్రధాన అర్చకులు, ఫిట్‌పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గురుపూజ మహోత్స వాలను దివంగత మఠాధిపతుల కుమారులు వెంకటాద్రి స్వామి, భ ద్రయ్య స్వామి, రెండవ భార్య మారుతి మహాలక్ష్మి, కుమారుడు గోవింద స్వామి, భక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా బ్రహ్మంగారికి పూజలు, హోమాలు నిర్వహించారు. ప్రత్యేకంగా బ్రహ్మంగారికి పూజలు , హోమాలు నిర్వహించారు. స్వాములవారి శిష్యబృందం భక్తులు కార్యక్రమాలో పాల్గొన్నారు భక్తులకొరకు ప్రత్యేకంగా ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆలయ మేనేజర్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే శ్రీ ఈశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి కూడా ప్రత్యేకంగా పూజలు చేశారు. ఆలయ నిర్వాహకుల అధికారి మఠాధిపతి శివకుమార్ స్వామి పర్యవేక్షణలో భక్తులకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. అలాగే శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు వివిధ కార్యక్రమాలతో పాటు తన కార్యక్రమాలను ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# సోమిరెడ్డిపల్లెలో ఘనంగా మొహరం వేడుకలు

బ్రహ్మంగారిమఠం, జూలై 21 ప్రభాతవార్త :



బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె గ్రామంలో కులమతాలకు అతీతంగా భక్తి,శ్రద్ధలతో మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాలుగు రోజుల నుంచి ప్రత్యేకంగా పీర్ల ఊరేగింపు కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తి,శ్రద్ధలతో పెద్దపీరయ్య స్వామికి సంతానం లేని మహిళలు సా ్వమివారికి ఒరపడి ముడుపులు కడతారు. అలాగే యువకులు, హహిళలు పెద్ద ఎత్తున మొహరం వేడుకలలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. ఎస్ఐ విద్యాసాగర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన సిబ్బందితో గ్రామాలలో పోలీసులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పలు రాజకీయ నాయకులు పాల్గొని భక్తిని చాటుకుఆన్నరు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటి సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటివైద్య శిబిరానికి విశేష స్పందన




**మదనపల్లెక్రైం, జులై 21 ప్రభాతవార్త :**

మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం నిర్వహించిన ఈ శిబిరానికి ముఖ్య అతిథి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో జ్ఞానాంబిక కళాశాల ముందు ఉండడం అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ గురుప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి అరవిందో కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో 200మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 25మంది శస్త్ర చికిత్సలకు ఎంపిక కాగా వీరికి తిరుపతిలో ఉచితంగానా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నారన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రచన, క్యాంపు కోఆర్డినేటర్ వినోద్‌కుమార్, ప్రిన్సిపాల్ రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్రలు పాల్గొన్నారు.

## సాయిబాబ మందిరంలో గురుపౌర్ణమి ఉత్సవాలు

**నిమ్మనపల్లె, జులై 21 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో సాయిబాబ గుడిలో ఆదివారం గురుపౌర్ణమి ఉత్సవాలు దేవస్థానం ధర్మకర్త సింగరాజు రామప్పస్వామి దంపతులచే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలుజరిగాయి. ప్రత్యేక వాహనం ద్వారా వివిధ రకాల వాయిదాలతో దేవరెద్దుతో పురవీదుల్లో స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీరాములతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్నేహితుల ఆపన్న హస్తం

**ఒంటిమిట్ట, జులై 21 ప్రభాతవార్త:**



మండలంలోని పెద్దకోత్తపల్లి గ్రామానివాసి కట్టా వెంకటసుబ్బయ్య ఈ నెల 17 వతేదీన గుండెపోటుతో మరణించారు. వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని తన చిన్ననాటి స్నేహితులు కదిలివచ్చి ఆతని బార్య తులశమ్మకు ఆదివారం 15000 రూపాయలు ఆర్ధిక సహాయం ఆందజేశారు. భవిషత్తులో మరిన్ని సహాయ సహకారాలు ఆందిస్తామని ఈ కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు హరినాద్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, రాజేంద్రా, సురేష్, రాంబాబు, శైలజ, లత, ఆనిత తదితరులు

## ఉత్తీర్ణత కోసం రూల్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి

**కడప కార్పొరేషన్, జులై 21, ప్రభాతవార్త:**



ఉద్యోగులు, ఉపాధ్యాయులు డిపార్ట్‌మెంట్ పరీక్షలు ఉత్తీర్ణతకు సదస్సులు ఉపయోగపడతాయని సదస్సులో సూచనలు సలహాలు అందిస్తారని వాటిని అనుసరించి ప్రతి ఉద్యోగి డిపార్ట్‌మెంట్ పరీక్ష ఉత్తీర్ణులై ముందుకు సాగాలని జేపిసీ జిల్లా ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం కడపలోని ఎన్జీవో భవనంలో ఏపీటీఎఫ్ అమరావతి ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంటల్ పరీక్షలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమాన్ని జేఏసీ జిల్లా ఛైర్మన్ శ్రీనివాసులు, ఏపీ ఎన్జీవో జిల్లా కార్యదర్శి రవి ప్రారంభించి మాట్లాడారు. ఈ సదస్సు రూల్స్ పట్ల అవగాహన పెంపొందించేలా ఉందని తెలిపారు. ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు సీవీ ప్రసాద్, చంగలరెడ్డి మాట్లాడుతూ పింఛను నిబందనలు, ట్రెజరీ నిబంధనలు, భారత రాజ్యాంగంపై పట్టు పెంచుకుంటే 141 కోడ్ పేపరు సులభంగా ఉత్తీర్ణత కాగలరని తెలిపారు. ఉపాధ్యాయ శ్రేయస్సు లక్ష్యంగా అవగాహన సదస్సులు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంప్యూటర్ ద్వారా పరీక్షలు రాయుటకు కావాల్సిన అవగాహన కరదీపిక కూడా అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. డిపార్ట్‌మెంట్ పరీక్షల్లో ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయుటకు ఉపాధ్యాయులకు జిల్లా శాఖ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు ఉమాకాంత్, ఈశ్వరచంద్ర, చంద్రశేఖర్‌రెడ్డితో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై

**యర్రగుంట్ల, జూలై 21, ప్రభాతవార్త:**



యర్రగుంట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో వృద్ధురాలు ఆకలితో దీన స్థితిలో ఉన్న విశయం తెలుసుకున్న ఎస్సై భాస్కర్ రెడ్డి ఆమె ఆకలిని తీర్చి, ఆదివారం నాడు తిప్పలూరు గ్రామంలో ఉండే ఎద్దుల పెద్ద శేశమ్మ అనాథ వృద్ధాశ్రమానికి తన సిబ్బందితో కలిసి ఆ వృధ్దురాలిని ఆశ్రమంలో చేర్పించారు. వృద్ధురాలు బాధ్యతను ఆశ్రమ నిర్వాహకుడు ఎద్దుల నాగేంద్రకు అప్పజెప్పిన ఎస్ఐ భాస్కర్ రెడ్డిని యర్రగుంట్ల ప్రజలు, ఉన్నతాధికారులు ప్రశంసించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**యర్రగుంట్ల, జూలై 21, ప్రభాతవార్త:**



యర్రగుంట్ల మండలంలోని చిలమకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1990-1991 వ బ్యాచ్ పదవ తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఎండిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమ్మేళణంలో భాగంగా ఒకరికి ఒకరు పరిచయం చేసుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వారు చేస్తున్న పని గురించి అడిగి తెలుసుకొన్నారు. 33ఏళ్ల క్రితం మన పాఠశాలలో గడిపిన ఆనందకరమైన క్షణాలను, మిగిలిన మధురానుభూతులు, ఆత్మీయ పలకరింపులు, ఉపాధ్యాయుల వాత్సల్యం మరుపురానివని గుర్తు చేయడానికి మన స్నేహితులు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం చాలా ఆనందదాయకం అని పూర్వ విద్యార్థులు అన్నారు. ఉరుకు పరుగుల జీవితాల్లో ఒకరోజుని మళ్లీ మన మిత్రులతో, ఉపాధ్యాయులతో గడిపి, పాత జ్ఞాపకాలను నెమరువేసుకునే అపూర్వ అవకాశం కలిగిందని కొంతమంది భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో, పూల మాలలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## ఎమ్మెల్యే పుట్టాను కలిసిన టిడిపి మండలాధ్యక్షుడు

**ఖాజీపేట, జులై 21, ప్రభాతవార్త:**



మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను ఆదివారం నాడు ఖాజీపేట మండలం టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురుపౌర్ణమి పురస్కరించుకొని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను కలిసిన మల్లికార్జున రెడ్డి ఎమ్మెల్యేకు రాధాకృష్ణుల విగ్రహప్రతిమ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండలం తెలుగుదేశం పార్టీ నాయకుడు దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వాల్మీకుల బలోపేతానికి పేద్దపీఠ : ఎమ్మెల్యే

**మదనపల్లె, జులై 21 ప్రభాతవార్త :**




వాల్మీకుల బలోపేతానికి పెద్దపీట వేయనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలో చెంబకూరు రోడ్డులో గల బోయవీధి నందు రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యేకు బాణసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నమ్మితే ప్రాణాలు ఇచ్చే కులం ఏదైనా ఉందంటే అది వాల్మీకి కులమే అన్నారు. నమ్మకానికి మారుపేరు, నమ్మకానికి ప్రతిరూపం ఏదైనా ఉందంటే అది వాల్మీకులేనని అన్నారు. వాల్మీకి కులస్థులకు తన సహాయ సహకారాలు ఎల్లవేలలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎస్ఎస్ రాష్ట్ర అద్యక్షులు పొదల నరసింహులు, యువత అధ్యక్షులు టేకుపల్లి శ్రీనివాసులు, వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.సుదర్శన్‌బాబు, బిసిసంఘం నాయకులు క్రిష్ణప్ప, శేఖర్, వాల్మీకి పెద్దలు పాల్గొన్నారు.

## ఫోటోలు తొలగిస్తేనే బిసి కార్డు గుర్తుకు వచ్చిందా చైర్ పర్సన్ గారూ...

**ప్రొద్దుటూరు, జూలై 21, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలోని చైర్‌పర్సన్ ఛాంబర్‌లో మాజీ సీఎం జగన్, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఫోటోలను తొలగించి నప్పుడే బీసీ మహిళా చైర్‌పర్సన్ అన్నది గుర్తుకు వచ్చిందా చైర్‌పర్సన్ గారు అని 5వ వార్డు కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెంది రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రిల ఫోటోలు పెట్టడం సాంప్రదాయంగా వస్తోంది అన్నారు. కానీ గత మూడున్నరఏళ్ల మున్సిపల్ పాలనలో చైర్‌పర్సన్‌గా మీరు స్వేఛ్చగా పనిచేశారా అని ప్రశ్నించారు. కేవలం మున్సిపల్ సాధారణ సమావేశంలో ఆమోదించాం లేదా తిరస్కరించాం అన్న మాటలు తప్ప ఏనాడైన ఒక్క కౌన్సిలర్‌కు పని చేసి పెట్టారా అని నిలదీశారు. మీకు చైర్‌పర్సన్‌గా స్వేఛ్ఛ లేకుండా మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి పాలన కొనసాగిస్తుంటే అప్పుడు గుర్తుకు రాలేదా బీసీ మహిళనన్నది అని ప్రశ్నించారు. నిజంగా మీకు వారు దేవుళ్లు అయితే మీ ఇంట్లో పెట్టుకొని పూజించండి కానీ ప్రభుత్వ కార్యాలయంలో పెట్టడం సమంజసం కాదన్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి వ్యాఖ్యలకు స్పందిస్తూ కూరగాయల మార్కెట్ నిర్మాణంలో ఐదు కోట్ల అవినీతి జరిగిందని విమర్శించారు. ఇష్టం వచ్చినట్లుగా కాలువలు నిర్మించి ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పటికీ వర్షం వస్తే నీళ్ల రోడ్లపై ఉంటున్నాయని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ వైయస్సార్ పేరుతో రాచమల్లు వారి రాజన్న క్యాంటీన్ ప్రారంభించి 11సంవత్సరాలు కొనసాగిస్తామని ఎన్నికల సమయంలో మూసిన క్యాంటీన్ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదో స్పష్టం చేయాలన్నారు. రాజన్న క్యాంటీన్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. టిడిపి నాయకులు సీఎం సురేష్ నాయుడు ప్రారంభించిన అన్న క్యాంటీన్ ఎన్నికల వరకే అని ముందుగానే చెప్పారని ఎన్నికల అనంతరం తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామని చెప్పారని ఆగస్టు 15 నుంచి సుమారు 200అన్నా క్యాంటీన్లు ప్రారంభించి ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చబోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మునీర్, వైయస్ మహమ్మద్ గౌస్, మాజీ కౌన్సిలర్ జంబాపురం రామాంజనేయరెడ్డి, టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డిలు పాల్గొన్నారు.

## పీర్ల పండుగ వేడుకలలో భూపేష్ రెడ్డి



**ముద్దనూరు, జూలై 21, ప్రభాతవార్త:**

ముద్దనూరు మండలంలోని శెట్టివారి పల్లి మరియు మంగపట్నం గ్రామాల్లో జాతర పీర్ల పండుగ సందర్భంగా ఆదివారం నాడు జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడికి వచ్చిన కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తూ లక్ష్మి నారాయణ ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మండల టిడిపి ఇంచార్జి చింత శివరామిరెడ్డి, రాయల్ కిరణ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ సమస్యల పరిష్కారమే మా లక్ష్యం



**ప్రొద్దుటూరు, జూలై 21, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారమే అభివృద్ధి కమిటి లక్ష్యం అని సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ మేనేజర్ భాను ప్రకాష్ మరియు కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ కమిటి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా స్టేషన్‌లో ముఖ్యంగా ఉన్న సమస్యలు త్రాగునీరు 24గంటలు అందుబాటులో ఉండేలా చూడటం, టాయిలెట్లు శుభ్రంగా నిర్వహించడం, ఫ్లాట్ఫామ్ పొడిగించడం మరియు ఫ్లోరింగ్ మరమ్మత్తులు చేయించడం ఇలాంటి సమస్యలు పరిష్కరించే దిశగా సమావేశంలో చర్చించారు. అలాగే హైదరాబాద్ చెన్నైకి అనుసంధానం అయ్యేలా చెంగల్ పట్టు కాచిగూడ ఎక్స్‌ప్రెస్‌ను ఎర్రగుంట్ల నంద్యాల మీదుగా మళ్లించడం, బెంగుళూరుకు రైలు సదుపాయం కల్పించేలా చూడటం, పార్కింగ్ ఉండేలా చర్యలు తీసుకోవడం, మైక్ అనౌన్స్‌మెంట్ ఏర్పాటు, డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం లాంటి సమస్యలపై చర్చించారు. స్పందించిన స్టేషన్ మేనేజర్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సభ్యులు భూమిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సీవి జయలక్ష్మి, గౌరీశంకర్, చలపతిరావులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**ప్రొద్దుటూరు, జూలై 21, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు పట్టణంలోని వసంతపేటలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సంధర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి గురు పౌర్ణమి వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు దేవాలయ పూజారులు పట్టణంలోని ప్రముఖ కూడళ్లలో భక్తులు తిలకించేందుకు స్క్రీన్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండే సాయిబాబా దేవాలయానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి దర్శించుకున్నారు. అంతేకాకుండా దర్శించుకున్న ప్రతి ఒక్కరూ అన్న ప్రసాదం అందుకున్నారు. ఈ సంధర్భంగా సుమారు వేల మంది భక్తులు అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నట్లు దేవాలయ యాజమాన్యం తెలిపింది. గురు పౌర్ణమి వేడుకలు ఎం.వరలక్ష్మి, ఎం.పుల్లారెడ్డి, ఎం.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కాచన శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



## గురుపౌర్ణమి సంధర్భంగా అన్న ప్రసాదం



**ప్రొద్దుటూరు, జూలై 21, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు పట్టణంలో గత రెండు సంవత్సరాలుగా టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారంతో పాటు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా గురు పౌర్ణమి సంధర్భంగా ఆదివారం స్థానిక రెండం పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో వెలసిన పెద్దమ్మ తల్లి, చిన్నమ్మ తల్లి దేవాలయం ఆవరణంలో ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన గురుపౌర్ణమి సంధర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అన్నప్రసాద కార్యక్రమంలో సుమారు 300మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేలా చల్లా రాజగోపాల్ యాదవ్ శక్తిని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్‌యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, బంగి శివప్రసాద్, చింతల రాఘవేంద్ర యాదవ్,టైలర్ ప్రసాద్, బలపనూరు శ్రీనివాసులు, నల్లం రవిశంకర్, సోమాపురం చక్రవర్తి, యేసునాధ రెడ్డి, పూల బాషా, నేలటూరు దస్తగిరి పాల్గొన్నారు.

## ఘనంగా పీరు గ్రామోత్సవం

**పులివెందుల, జూలై 21, ప్రభాతవార్త ః**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామంలో మస్తానుస్వామి పీరు గ్రామోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. మొహరం పండుగ ఉత్సవాల్లో భాగంగా పెద్దరంగాపురంలో మస్తాన్‌స్వామి పీరును శుక్రవారం తెల్లవారుజామున చావిడి నందు కొలువుతీర్చారు. శని, ఆదివారం మస్తాన్‌స్వామి గ్రామవీధుల్లో ఇంటింటికి వెళ్లి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి గుండం వద్ద భక్తులు పానకాలు అందించారు. భక్తులు చెక్కర చదివింపులు ఇచ్చి స్వామివారి కృపను పొందారు. ఉదయం నుండి కుల, మత బేధాలు లేకుండా హిందూ, ముస్లింలు చావిడి వద్దకు వెళ్లి చదివింపులు ఇచ్చారు. గ్రామోత్సవం సందర్భంగా మస్తాన్‌స్వామి పీరును అంగరంగ వైభవంగా అలంకరించారు. గ్రామోత్సవంలో పీరును ఎత్తుకోవడానికి భక్తులు పోటీపడ్డారు. పీరు గ్రామోత్సవం మంగళ వాయిద్యాల నడుమ డప్పు వాయిద్యాలతో సాగింది. అనంతరం పీర్లు బావికి వెళ్లడంతో గ్రామంలో మొహరం వేడుకలు ముగిశాయి. ఈ గ్రామోత్సవంలో పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున తరలివచ్చి నృత్యాలు చేసుకుంటూ, వేషాలు ధరించి సంతోషంగా పాల్గొన్నారు.



## నేడు జనసేన సభ్యత్వ నమోదు

**వేంపల్లె, జూలై 21, ప్రభాతవార్త ః**

వేంపల్లెలోని నాలుగురోడ్ల కూడలిలో సోమవారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ హరీష్ తెలిపారు. పార్టీలో చేరదలచుకున్న వారు స్వచ్ఛందంగా పాల్గొనాలని ఆయన కోరారు.

## మరో బీహార్‌లా ఏపీ

**రైల్వేకోడూరు, జులై 21, ప్రభాతవార్త:**



40 రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అరాచకాలు బీహార్ లా తయారైందని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శీను అన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కూటమి 40 రోజుల్లో రాష్ట్రాన్ని హత్య రాజనఈయాలతో అటుడికిస్తుందన్నారు. ముఖ్యంగా పలువురు కూటమి నాయకులు సోషల్ మీడియా మాధ్యమాలలో మహిళను కించపరుస్తూ పోస్టింగులు పెడుతున్నారని అది మంచి పద్ధతి కాదని ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఆయన హితువు పలికారు. దేశంలో మునుపెన్నడూ లేని విధంగా అధికారంలోకి వచ్చిన 40 రోజుల్లోనే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అదే కూటమి ప్రభుత్వమే అని ఆయన విమర్శించారు.ఉచిత ఇసుక అన్నారు. షరతులు వర్తిస్తాయి అంటున్నారు. గత ప్రభుత్వంలో ఐదు యూనిట్లు 18000 ఉంటే నేడు 23000గా ఉందన్నారు. సంక్షేమం అభివృద్ధిని గాలికి వదిలేసి వైసీపీ నాయకుల కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్రాన్ని రవాణకాష్టంగా మార్చిందని ఈ ధమనకాండకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో పంజం సుకుమార్ రెడ్డి, రామిరెడ్డి ధ్వజరెడ్డి, సిహెచ్ రమేష్, భరత, కరిముల్లా, రత్తయ్య, నాగరాజా, బండారు మళ్లీ, మరియు వైయస్సార్సీపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సీపీని బలోపేతం చేసుకుందాం

**గాలివీడు, జులై 21(ప్రభాతవార్త):**



సమిష్టి కృషితో వైఎస్ఆర్‌సీపీని బలోపేతం చేసుకుందామని మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, రమేష్ కుమార్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మండలంలోని నూలివీడులో వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, పార్టీ ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల వైకాపా నాయకులు, అభిమానుల ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు రమేష్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి, కార్యకర్తలు, నాయకులకు అండగా ఉండేందుకు గ్రామాల వారీగా కార్యకర్తలు, నాయకులతో చర్చించారు అధికర పార్టీ ఆగడాలను ధైర్యంగా అడ్డుకుందామని భరోసా కల్పించారు. స్థానికసంస్థలలో మన పార్టీదే బలమని, న్యాయం, ధర్మం, అభివృద్ధి కోసం మనం పాటుపడాలని నేతలు సూచించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు ఏ కష్టం వచ్చినా ఇబ్బందులు ఎదురైనా ఎల్లవేళలా తోడుగా, అండగా ఉంటామని శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డిలు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో మండల అభివృద్ధి ఆశించిన రెట్టింపు జరిగిందని అన్నారు. పారదర్శకంగా, అవినీతిరహితంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందివ్వగలిగామని ప్రజలకు గుర్తు చేశారు. భవిష్యత్తులో పార్టీని అన్ని రకాలుగా ఐకమత్యంతో బలోపేతం చేసుకుంటామని తెలిపారు.

## బిజెపితో ప్రాంతీయ పార్టీలకు ప్రమాదకరం

### సిపిఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు వెంకటేశ్వర్లు

**మదనపల్లె, జులై 21 ప్రభాతవార్త :**




బిజెపితో స్నేహం ప్రాంతీయ పార్టీలకు ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి. వెంకటేశ్వర్లు తెలిపారు. రూరల్ మండలంలోని సిటిఎం వద్ద ప్రకృతి వనంలో జిల్లా కమిటీ సభ్యులు రామాంజులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజార్టీ టిడిపికి ఉన్నప్పటికి జనసేన, బిజెపిలతో కలసి ప్రభుత్వ పాలన చేస్తోందన్నారు. టిడిపి, జనసేన పార్టీకి తమ ఉనికిని విస్మరించి ఎన్‌డిఏ ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. బిజెపి ప్రాంతీయ పార్టీలతో స్నేహం చేసిన ప్రతిసారి ఆయా పార్టీలు ముక్కలు చెక్కలు కావడం చూశామన్నారు. బిజెపి ఏ రాష్ట్ర ప్రభుత్వంతో స్నేహంగా ఉంటే ఆ రాష్ట్రంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ మత కలహాలను, మత విద్వేసాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెడుతుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర విభజన హామీలపైన విశాఖ ఉక్కు, ప్రత్యేక హోదాపై కేంద్రంతో చర్చించి తీసుకోవాల్సి ఉన్నా ఆ ప్రయత్నం చేయలేదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ గత ఐదేళ్ళలో వైకాపా ప్రభుత్వ హాయాంలో రాష్ట్రం అభివృద్ధిలో ఎంతో కుంటుపడిందన్నారు. పేదల భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు హరిశర్మ, రామయ్య, రమేష్‌బాబు, రామచంద్ర, వెంకటయ్య, చలపతి, శేఖర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు గొలుసు లాక్కెళ్లిన దుండగులు

**కురబలకోట, జులై 21 ప్రభాతవార్త :**

మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని దుండగులు లాక్కెళ్ళిన సంఘటన ఆదివారం సాయంత్రం కురబలకోట మండలంలో జరిగింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు నందిరెడ్డిగారిపల్లె గ్రామం జాతీయరహదారి పక్కనే ఉన్న తట్టివారిపల్లెకు చెందిన రేణుక(37) చిల్లరదుకాణం పెట్టుకొని జీవనం సాగిస్తోంది. గుర్తు తెలియని దుండగులు మోటారుసైకిల్‌లో వచ్చి దుకాణంలోని సరుకులు కొనుగోలు కోసం వచ్చి ఆమె మెడలోని బంగారు చైన్‌ను లాక్కెళ్ళి పరారయ్యారు. ఈ ఘటనపై ముదివేడు పోలీసులకు బాధితురాలు ఫిర్యాదుచేయడంతో మదనపల్లె డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, రూరల్ సిఐ సద్గురుడు, ముదివేడు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారించారు.

## రవాణశాఖామంత్రిని కలిసిన లోకేష్‌రెడ్డి

**రామసముద్రం, జులై 21 ప్రభాతవార్త :**

రవాణా, యువజన క్రీడాశాఖమంత్రి మండిపల్లె రామ్‌ప్రసాద్‌రెడ్డిని ఆదివారం విజయవాడ లోని పార్టీ కార్యాలయంలో టిడిపి యువ నాయ కులు సింగంవారిపల్లె లోకేష్‌రెడ్డి మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ పార్టీలో కష్టపడిన వారికి సముచిత స్థా నం ఉంటుందని తెలిపారు. మంత్రిని టిడిపి నాయకులు తదితరులు కలిసిన వారిలో కలరు.

## మండలంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**ఒంటిమిట్ట, జులై21 ప్రబాతవార్త:**

మండలంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘగంగా నిర్వహించారు. మండలంలోని ఒంటిమిట్ట, కొత్తమాదవరం తదితర గ్రామలలో వున్న సాయిబాబా ఆల యంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా చేశారు. వేకువ జామునే మూల విరా ట్‌కు ఆభిషేకం చేసి ప్రత్యేకంగా ఆలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేకువ జామునుంచే భక్తులు బారులు తీరి సాయిబాబాను దర్శనం చేసుకున్నరు. ఈ సం దర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు ఆన్న ప్రసాదాలు పంఫిణి చేశారు. ఈ కార్యక్రమంలో కోండమాచుపల్లి మాజీ సర్పంచ్ శ్రీహరి, మండలంలోని సాయిబాబా భక్తులు పాల్గోన్నారు.

FORM NO. 14
[Sec Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication
OFFICE OF THE RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001

**DEMAND NOTICE**

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/152/2023 14-06-2024

PUNJAB NATIONAL BANK
Versus
JILELLA JAKEER HUSSAIN MR

To
**(CD1) JILELLA JAKEER HUSSAIN** S/o Mahaboob Basha, H.No.16/1, Dastagiri Peta, Proddutur, Kadapa. Andhra Pradesh - 516360,

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in **OA/677/2021** an amount **Rs.26,75,883.00 (Rupees Twenty Six Lakhs Seventy Five Thousands Eight Hundred Eighty Three Only)** along with pendentellite and future interest @ 8.75% Simple Interest Yearly w.e.f. **20/12/2021** till realization and costs of **Rs.83,505/- (Rupees Eighty Three Thousands Five Hundred Five Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **25/07/2024** at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand the seal of the Tribunal, on this date: **14/06/2024.**

Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL
HYDERABAD (DRT-2)

## శిల్పారామంలో అదరగొట్టిన చిన్నారులు



**కడప కార్పొరేషన్, జులై 21, ప్రభాతవార్త:**
సాయం సంధ్యావేళలో, పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో కడప శిల్పారామంలో చిన్నారులు తమ బుడి బుడి అడుగుల స్టెప్స్‌లతో అదరగొట్టారు. ఆదివారం కడప శిల్పారామంలోని శిల్ప కళావేదికపై మిస్ప్రొ మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో కడప నగరానికి చెందిన అఖిల్ డ్యాన్స్ చిన్నారులు సినీ నృత్యాలతో కడప వాసులను అలరించారు. శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**బద్వేలు, జూలై 21 ప్రభాతవార్త :**



గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం సాయి నామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో సాయి నాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకారంతో సాయినాధుడు భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున 5 గంటల నుండి విశేష సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనార్థం ఆలయాలకు బారులు తీరారు. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం సాయివ్రతం నిర్వహించారు. ఈ వ్రతంలో దంపతులు ఇద్దరు పాల్గొని సాయినాథునికి విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు వచ్చిన దంపతులచేత సాయివ్రతాన్ని చేయిస్తూ నూతన ఒరవడికి నాంధి పలికారు. మధ్యాహ్నం 2 గంటల వరకు నిరంతరాయంగా సాయినాధుడికి పూజలు చేశారు. సాయినామ స్మరణతో ఆలయాల చుట్టూ పరిసరాలు మార్మోగాయి. ఆలయ నిర్వాహకులైన నోబుల్ విద్యాసంస్థ అధినేత శంకర్ రెడ్డి భక్తులకు తగిన ఏర్పాట్లు చేశారు. రక్తదాన శిభిరాన్ని నిర్వహించగా, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న మరొకరి జీవితాన్ని కాపాడిన వారవుతారనే ఉద్దేశ్యంతో గురుపౌర్ణమినాడు రక్తదానం చేయాలనే సంకల్పం ప్రతి భక్తునిలో కలగడంతో అనేకమంది భక్తులు పాల్గొని రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. ప్రతి యేటా గురుపౌర్ణమి నాడు వందల సంఖ్యలో రక్తదానం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే మాదిరిగా ఈసారి కూడా పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ గుర్తింపు కార్డులు అందజేసి అభినందించారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో సాయి భక్తులు పాల్గొనడం వలన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు శంకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయిక్రిష్ణ మరియు కమిటీ సభ్యులు సౌకర్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటుచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేశారు.

## నేటి నుండి ట్రిపుల్‌ఐటీలో కౌన్సెలింగ్

**వేంపల్లె, జూలై 21, ప్రభాతవార్త ః**
ఆర్జీయూకేటీ పరిధిలోని ఆర్.కె.వ్యాలీ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీలకు ఎంపికైన విద్యార్థులకు సోమవారం నుండి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు అడ్మిషన్ల కన్వీనరు ప్రొఫెసర్ అమరేంద్ర, ఆర్‌కె వ్యాలీ క్యాంపస్ డైరెక్టరు ప్రొఫెసర్ ఎవిఎస్ఎస్ కుమారస్వామిలు తెలిపారు. 22, 23 తేదీలలో ఆర్‌కె వ్యాలీ విద్యార్థులకు, 24, 25 తేదీలలో ఒంగోలు ట్రిపుల్‌ఐటీల విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు ఓరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్సు పత్రాలతో పాటు ఫోటోలు, ఇతరత్రా తీసుకురావాలని తెలిపారు. ఇతర వివరాలకు ఆర్జీయూకేటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని వారు కోరారు.

## ప్రతి ఒక్కరు గురువులను సేవించాలి

**వేంపల్లె, జూలై 21, ప్రభాతవార్త ః**
ప్రతి ఒక్కరు గురువులను సేవించాలని అవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణకిషోర్ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం వేంపల్లెలో అవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. బిఇడి పూర్తి చేసిన ప్రభుత్వ, ప్రైవేటు మహిళా ఉపాధ్యాయినులను అవోపా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాసమహర్షి జన్మతిథిని గురుపూర్ణిమగా జరుపుకుంటామని చెప్పారు. ఆది గురువును పూజించడం మనకర్తవ్యం అన్నారు. ఈ కర్తవ్యాన్ని తరతరాలకు అందించడం మన ధర్మం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



**చిట్వేలి, జులై 21, ప్రభాతవార్త:**
సకల విద్యలకు మూలం గురువు. అలాంటి గురువు వ్యాస మహర్షి పూర్ణిమ సందర్భంగా గురుపౌర్ణమి వేడుకలను ఆదివారం చిట్వేలి మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు ఆలయాలలో ప్రజలు పెద్దఎత్తున కొలువు తీరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా బి.కొత్తపల్లి, కెఎస్ అగ్రహారం, ఎం. వడ్డిపల్లి, కె.కె.వడ్డిపల్లి, చిట్వేలి, నగిరిపాడు సాయిబాబా దేవాలయాలు భక్తజనంతో పోటెత్తాయి. వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహికంగా గీతాపారాయణం చేపట్టారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ పెద్దలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా సౌమ్యనాథుని రథోత్సవం



**నందలూరు, జులై 21, ప్రభాతవార్త:**
నందలూరు మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సౌమ్యనాథ స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహజంచారు. సౌమ్యనాథ స్వామి ఆలయ మాడవీధుల్లో ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమైన రథోత్సవం నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కోలాటాల నడుమ,భజనలు,స్వామి వారి కీర్తనలు తో మాడవీధుల్లో స్వామి ఊరేగింపును తిలకించేందుకు రాష్ట్రం నలమూలల నుండి భక్తులు భారీగా విచ్చేశారు. మాడ వీధుల్లో వచ్చిన భక్తులకు స్థానికంగా ఉన్న వారు ప్రసాదాలు పానకము సుగంధ ద్రవ్యాలు వంటివి అందజేశారు. గోవింద నామస్మరణతో మూడు గంటలు మేర స్వామి రథంపై ఊరేగింపు కన్నుల విందుగా సాగింది.ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజంపేట రూరల్ సిఐ మంజునాథరెడ్డి నందలూరు ఎస్సై అబ్దుల్ జహీర్ ఆధ్వర్యంలో ప్రతిష్టంగా పోలీస్ భద్రత ఏర్పాటు చేశారు. రథోత్సవం ముగిసిన అనంతరం రాజంపేట మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ ఎద్దుల సాగర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఈ కార్యక్రమాన్నికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారి దిలీప్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందలూరు సర్పంచ్ మోడపోతుల సుభాషిని, ఆర్టీసీరీజనల్ మాజీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, మాజీ ఎంపీటీసీ మోడపోతుల రాము, సురేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత కాలేయ వైద్య శిబిరం

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 21, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ, సత్య ప్రవీణ్ ఆర్థో, న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక గాదంశెట్టి కళ్యాణ మండపం నందు ఆదివారం ఉచిత కాలేయ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా హైదరాబాదు యశోధ హాస్పిటల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ కేఎస్ సోమశేఖర రావు ఈ వైద్య శిబిరంలో మాట్లాడుతూ లివర్ గురించి లివర్ లివర్‌కు వచ్చే జబ్బుల గురించి అవగాహణ కల్పించడానికి ప్రొద్దుటూరు పట్టణంలో ఉచిత కాలేయ వైద్య శిబిరం నిర్వహించామన్నారు. సహజంగా మద్యం తాగే వారిలో లివర్ సమస్యలు వస్తాయని అనుకుంటున్నారని కానీ మద్యం తీసుకొని వాళ్ల కూడ లివర్ సమస్యలతో బాధపడుతున్నారని, ముఖ్యంగా ఫ్యాటి లివర్ డిసీజ్ వల్ల హైపటైటిస్ బి. హైపటైటిస్ సీ అను ప్రాణాంతక వైరస్‌లు లివర్‌కు చెడు కలిగిస్తాయని ఈ వైరస్ వల్ల లివర్ చిన్నదౌ లివర్ సిరోసిస్, లివర్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. దీర్ఘకాలం మద్యం తీసుకునే వారికి లివర్ కండీషన్ తెలుసుకొనుటకు ఫిబ్రొ స్కాన్ పరీక్ష ఉచితంగా చేస్తున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 250మందికి లివర్ పరీక్షలు నిర్వహించి వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సత్యప్రవీణ్, యశోద హాస్పిటల్ సిబ్బంది హరి, బాబయ్య పాల్గొన్నారు.



## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



**తంబళ్లపల్లె, జులై 21, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలోని శ్రీశేష సాయిబాబా ఆలయంలో ఆదివారం ఆలయ నిర్వాహకులు పెంటం శెట్టి సుధాకర్, వెంకటేష్‌ల ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వమించారు. ఉదయం ఆలయంలో గణపతి, దత్తాత్రేయ స్వామి, శ్రీశేష సాయిబాబా విగ్రహానికి మదనపల్లెకు చెందిన ప్రధాన అర్చకులు చంద్రమౌళీశ్వర స్వామి, పరమేశ్వరప్ప, ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిసేకాలు, దూపదీప నైవేద్యాలతో పాటు కర్పూర హారతులు సమర్పించారు. గురుపౌర్ణమి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్తు దీపాలంకరణ, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తంబళ్లపల్లె మండలంలోని పలు పంచాయతీల నుంచి వందలాదిగా భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో స్వామి వారి ప్రసాదంతో పాటు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీశేష సాయిబాబా విగ్రహాన్ని తంబళ్లపల్లె పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. రాత్రి ఆలయంలో సాయిబాబా కీర్తనలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అదే విధంగా మండలంలోని పలు ఆలయాలలో గురుపౌర్ణమి స్థానిక భకక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## 6వ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ప్రారంభం

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 21, ప్రభాతవార్త:**
కడప జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం దేవాంగ కళ్యాణమండపంలో ప్రొద్దుటూరు నందు జరిగిన 6వ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 180మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డీఎస్పీ మురళీధర్, కడప జిల్లా ప్రెసిడెంట్ శివశంకర్ రెడ్డి, అడ్వకేట్ రమేష్, జిల్లా కార్యదర్శి నాయబ్‌రసూల్, ఆర్గనైజర్స్ సలీం, బాషాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి డీఎస్పీ మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రమశిక్షణతో చదువుకు క్రీడలకు ప్రాధాన్యం సమానంగా ఇవ్వాలని రేపు నెల జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రొద్దుటూరుకు మంచి పథకాలతో పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, అనంతపురం జిల్లా కార్యదర్శి సాయిబాబా, కర్నూలు జిల్లా కార్యదర్శి అబ్దుల్ మసీద్ పాల్గొన్నారు.



## పెట్టుబడులు పరిశ్రమలను అడ్డుకునేందుకే జగన్ కుట్ర

**చాపాడు, జూలై 21, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో పెట్టుబడి పరిశ్రమలను అడ్డుకునేందుకే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని జిల్లా పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభలో ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం లేకనే రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ఢిల్లీలో ధర్నా చేస్తామనడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. 2014 నుండి 2019వరకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలపై పోలీస్ క్రైమ్ రేటును పరిశీలించి వాస్తవాలను తెలుసుకోవాలన్నారు. ఏపీ ప్రజలు తిరస్కరించడంతో పెట్టుబడులు, పరిశ్రమలు రాకుండా నీవు ఆడుతున్న నాటకమని దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

**బద్వేలు అర్బన్, జూలై 21 ప్రభాతవార్త :**
అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఆనందనిలయం నిరాశ్రయుల వసతిగృహం నిర్వాహకులు పిడతల రవికుమార్ అన్నారు. అనేక కారణాలతో ఆసరా కోల్పోయి ఆశ్రమాన్ని ఆశ్రయించిన అనాథ వృద్దులకు ప్రతి ఒక్కరూ దయా హృదయంతో స్పందించి అన్నదానం మరియు ఆశ్రమానికి విరాళాలు ఇవ్వడం వలన ఆశ్రమంలో అనేకమంది వృద్దులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామన్నారు. ఆదివారం రిటైర్డ్ విశ్రాంత ఉపాధ్యాయుడు సానపురెడ్డి గోపాల్‌రెడ్డి ద్వితియ వర్ధంతిని పురస్కరించుకుని ఆశ్రమంలోని అనాథ వృద్దులకు అవసరమైన అల్పాహారాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా పట్టణంలోని అనాథలకు, వృద్దులకు సానపురెడ్డి రామగోపాల్‌రెడ్డి, రాధాక్రిష్ణారెడ్డిల సహకారంతో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. గోపాల్‌రెడ్డి మంచితనానికి మారుపేరుగా ఉంటూ ప్రజల హృదయాలలో ప్రజలలో ముద్రవేసిందని నిరుపేదలకు చేయూతనందిస్తున్న వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార యక్రమంలో మౌలాలి, పవన్ తదితరులు పాల్గొన్నారు.





## గురు పౌర్ణమి సంధర్భంగా అన్నదానం

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 21, ప్రభాతవార్త:**
గురుపౌర్ణమి సంధర్భంగా దొరసానిపల్లెలోని శ్రీ సద్గురు సాయినగర్‌లో ఆదివారం సాయిబాబా మందిరంలో ఉదయం కాకర హారతి, అభిషేకం, అర్చనలు, సంకీర్తనలు చేశారు. మధ్యాహ్నం దాదాపు పది వేల మంది భక్తులకు మంచి రుచికరమైన అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కుడుముల ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మార్తల మునిరెడ్డి, మార్తల నారాయణ రెడ్డి, గౌరవాధ్యక్షుడు ధనియాల గంగిరెడ్డి తదితరులు పాల్గొని ఏర్పాటు సజావుగా నిర్వహించారు. ఈ మందిరానికి పూజలకు, అన్నదాన కార్యక్రమానికి పెద్దఎత్తన ప్రజలు పాల్గొన్నారు.



## రైల్వేస్టేషన్ సమస్యల పరిష్కారం సమావేశం



**ప్రొద్దుటూరు క్రైం, జులై 21, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ భానుప్రకాష్ మరియు కమర్షియల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో స్వేషన్ కమిటీ సభ్యులు ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు స్టేషన్‌లో ఉన్న సమస్యలు తాగునీరు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడడం, టాయిలెట్ల పరిశుభ్రతపై, ఫ్లాట్‌ఫారం పొడిగించడం మరియు ఫ్లోరింగ్ సమస్యలు లేకుండా చూడడం, హైదరాబాదు-చెన్నైకి అనుసంధానం అయ్యేలా చెంగల్పట్టు.. కాచికూడ ఎక్స్‌ప్రెస్‌ను ఎర్రగుంట్ల-నంద్యాల మీదుగా మళ్లించడం, బెంగళూరుకు రైలు సదుపాయం కల్పించేలా చూడడం, రాత్రిపూట లేడీ ప్యాసింజర్ల కోసం పోలీసు వ్యవస్థ ఉండేలా చూడడం, పార్కింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మైక్ అనౌన్స్‌మెంట్, కోచ్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు భాస్కర్‌రెడ్డి, విజయ, లక్ష్మి, గౌరీశంకర్, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

**మదనపల్లె, జులై 21 ప్రభాతవార్త :**



పట్టణంలోని పలు సాయిబాబ ఆలయాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. బర్మావీధిలోని సాయిబాబ ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పూజలకు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా బైపాస్‌రోడ్డులో ఉన్న సాయిబాబ ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పూజలకు హాజరయ్యారు. పెంచుపాడు రోడ్డు నందు బాలు, పూలకుంట్ల హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన షిర్డిసాయిబాబ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. సరస్వతి నగర్‌లోని సాయిబాబ ఆలయంలో కూడా వైభవంగా పూజలు జరిగాయి. ఉదయాన్నే భక్తులు ఆలయాల్లో సాయిబాబాను దర్శించుకొని పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వరాల ఆంజినేయస్వామి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.

## బి.కొత్తకోటలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**బి.కొత్తకోట, జులై 21 ప్రభాతవార్త :**



అన్నమయ్యజిల్లా బి.కొత్తకోటలో ఆదివారం పలు సాయిబాబ ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సంతబజార్‌లో వెలసిన శ్రీషిర్డిసాయిబా ఆలయంలోని సాయిబాబకు గురుపౌర్ణమి సందందర్భంగా విశేష అలంకరణ, భక్తులుచే బాబాకు పుష్పాబిషేకం, పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి భక్తాదులకు అన్న ప్రసాదాలను ట్రస్టు సభ్యులు ఏర్పాటు చేశారు.

## భక్తులతో కిటకిటలాడిన సాయి మందిరాలు

**రామసముద్రం, జులై 21 ప్రభాతవార్త :**



గురుపౌర్ణమి సందర్భంగా మండలంలోని పలు సాయిబాబ మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక సాయిబాబ ఆలయంలో ఆదివారం అనీల్‌స్వామి ఆధ్వర్యంలో ఉదయం కాకడహారతి, క్షీరాభిషేకం, విష్ణు సహస్ర నామ పారాయణ, అలంకరణ, పూజలు మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించడం జరిగింది. పుష్పపల్లకిని అలంకరణచేసి పురవీదుల్లో బాబాను ఊరేగించారు. భక్తులకు దర్శనభాగ్యంకల్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయంలో అన్నదానం నిర్వహించారు.

## కోదండరాముని గిరి ప్రదక్షణ చేసిన భక్తులు

**ఒంటిమిట్ట, జులై21, ప్రబాతవార్త:**



స్థానిక కోదండరామాలయం నుంచి భక్తులు గిరి ప్రదక్షణ చేశారు. ఆదివారం ఉదయం ఉదయం సిఐ పురుషోత్తంరాజు తో పాటు మరి కొందరు భక్తులు గిరి ప్రదక్షణ చేశారు. ముందుగా స్థానిక కోదండరామాలం చుట్టు తిరిగి తరువాత గిరిప్రదక్షణ చేశారు. రామ భక్తులు కాలినడక న పెద్దకొత్తపల్లి, చిన్న కొత్తపల్లి, గంగపేరూరు, మీదుగా ఇబ్రహీంపేట, రాచగుడిపల్లి, రాచపల్లి, మలకాట్‌పల్లి మీదుగా ఒంటిమిట్ట చెరువు కట్ట పై నుంచి కాలి నడకన రామాలయం వద్దకు చేరుకున్నరు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కోదండరాముని గిరిప్రదక్షణ చేయడంతో చాలా సంతోషంగా వుందన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాతి సుదామణి, బిజెపి నాయకుడు పాటూరి గంగిరెడ్డి, డాక్టర్ కృష్ణ, బాలరాజు శివరాజు, ఆర్ఎస్ఎస్ ప్రతినిది వేణుగోపాల్‌రాజు, చంద్రశేఖర్‌రాజు, యస్‌బి కానిస్టేబుల్ సుబ్బారెడ్డి, బలరాం, సత్యనారాయణ, సుబ్బయ్య రామ భక్తులు పాల్గొన్నారు.

## రాజంపేటలో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

### సాయిబాబా ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**రాజంపేట అర్బన్, జులై 21, ప్రభాతవార్త:**



రాజంపేటలో వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాయిబాబా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. జాతీయ రహదారి పై గండ్లూరు వద్ద ఉన్న షిర్డీ సాయి మందిరంలో ఘనంగా జరిగాయి. అలాగే సాయిబాబాకు పాలాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా దిగువ బసినాయుడు గారి పల్లెలో సాయి ఆశ్రమంలో షిరిడి సాయి నాధుడికి ప్రత్యేక అలంకరణ చేశారు. సాయి సేవకులు సాయి వ్రతాన్ని నిర్వహించారు. కూచివారిపల్లెలో గురుపౌర్ణమి వేడుకలు పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం, మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా కూచివారిపల్లె మహిళలు కోలాటాన్ని ప్రదర్శించారు. ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని సాయినగర్ బాబా ఆలయంలోనూ, రాంనగర్‌లోని సాయిబాబా ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. సాయి నామ స్మరణలతో ఆలయాలు ప్రతిధ్వనించాయి.